ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.06.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.
2. భారత్ ను మత్తు పదార్థాల రహిత దేశంగా చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
3. మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ కోర్టు మూడు రోజుల సిబిఐ కస్టడ్సీ విధించింది.
4. ICC పురుషుల T20 ప్రపంచకప్ క్రికెట్‌లో భాగంగా గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలో ఈరోజు రాత్రి జరిగే రెండో సెమీఫైనల్ మ్యాచ్ లో భారత్ – ఇంగ్లాండ్ తో తలపడుతుంది.

## MORN.PRESIDENT ADDRESS

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగి స్తారు. ఆ తరువాత, రాష్ట్రపతి ప్రసంగంపై ఉభయ సభలలో ధన్యవాద తీర్మానం పై చర్చ జరుగుతుంది. 18వ లోకసభ తొలి సెషన్ సోమవారం ప్రారంభం కాగా , ఈరోజు రాజ్యసభ సమావేశాలు కూడా ప్రారంభం కానున్నాయి.

NSD

**LS SPEAKER**

బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా లోకసభ స్పీకర్‌గా నిన్న మరోసారి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కె. సురేష్ పోటీకి నిలబడగా ప్రతిపక్షాలు సభలో ఓటింగ్ కోసం ఒత్తిడి చేయకపోవడంతో ఓంబిర్లా మూజువాణీ ఓటుతో స్పీకర్ గా తిరిగి ఎన్నికయ్యారు. ఈ

సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిర్లాను అభినందిస్తూ స్పీకర్ ఆసనం వేదిక వద్దకు తీసుకెళ్లారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇతర 12 మంది NDA పక్ష నాయకులు ఓం బిర్లాను స్పీకర్‌గా ఎన్నుకునే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిపక్షం వైపు నుండి , శివసేన నాయకుడు అరవింద్ సావంత్ , NCP కి చెందిన సుప్రియా సూలే , SP కి చెందిన ఆనంద్ భదౌరియా సురేష్‌కు అనుకూలంగా ప్రతిపాదన ప్రవేశపెట్టారు.

NSD

AMITH SHAH DRUGS:

భారత్ ను మాదక ద్రవ్యాల రహిత దేశంగా తయారు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు . మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చేసే పోరులో ప్రభుత్వం క్షేత్రస్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు అలాగే ఉన్నత స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు సమన్వయంతో పని చేస్తుందని సామాజిక మాధ్యమ పోస్టులో ఆయన పేర్కొన్నారు. దేశంలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్యల్లో భాగంగా దేశం నుండి మాదకద్రవ్యాల వ్యసనాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని , ఈ మాదకద్రవ్యాల ద్వారా వ్యక్తులకే కాకుండా సమాజానికి, జాతికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్య అంశాల్లో మాదకద్రవ్య రహిత భారత్ అనేది కూడా ఒక ప్రధానమైన అంశమని ఆయన పేర్కొన్నారు.

NSD

NEET CBI

నీట్ పేపర్లకు విషయంలో దర్యాప్తు చేయడానికి సిబిఐ నిన్న హజీరాబా గ్ కు చేరుకుని లీకేజి కు సంబంధించి ఓయాసిస్ ప్రిన్సిపల్ తో నో వివిధ కోణాల్లో సిబిఐ విచారించింది . కాగా ప్రిన్సిపాల్ నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు సిబిఐ అతని అదుపులోకి తీసుకుంది .

హజిరాబాగ్ నీట్ పరీక్ష నిర్వహించే పాఠశాలలకు ఈ ఒయాసిస్ స్కూలు ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహించారు . ప్రశ్నాపత్వాలను నిలువ ఉంచిన ప్రాంతంలోని అధికారులను కూడా సిబిఐ ఈ సందర్భంగా ప్రశ్నించింది . కాగా పట్నా లోని కెమణీ చౌక్ ప్లే స్కూల్ లో పాక్షికంగా దగ్ధమైన ప్రశ్నాపత్రాలను స్వాధీనపరచుకున్నట్లు బీహార్ - ఎకనామిక్ అఫెన్సీ యూనిట్ ప్రకటించింది. కాగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టిఏ ప్రశ్నాపత్రాలతో ఇవి సరిపోలినట్లు గుర్తించారు. హజిరాబాగ్ కళ్ళు చౌక్ లోని ఒయాసిస్ స్కూలుకు ఈ ప్రశ్న పత్రాలు సరఫరా అయినట్లు గుర్తించారు.

NSD

MUMBAI-LANDSLIDE FREE:

ముంబైని మట్టి చర్యల రహితంగా చేస్తామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే చెప్పారు. ఘాట్ కూపర్ ప్రాంతంలోని అస ల్ఫా గ్రామంలో మట్టి చర్యలు విరిగిపడిన ప్రాంతమును ముఖ్యమంత్రి పరిశీలించారు . ఆధునిక స్విస్ టెక్నాలజీ సహాయంతో కొండ ప్రాంతాల్లో భద్రత వలను ఏర్పాటు చే స్తున్నట్లు చెప్పారు. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసిన కూడా మట్టి చర్యలు విరిగి పడకుండా 8 మీటర్ల లోతున బిగించిన ఈ భద్రత వల అకస్మాత్తుగా మట్టి చర్యలు విరిగి పడకుండా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అడ్డుకుంటుందని చెప్పారు. ఇప్పటికే మట్టి చర్యలు విరిగిపడిన 31 ప్రాంతాలను గుర్తించామని అక్కడ ఈ భద్రత వలలను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

NSD

**NEW CRIMINAL LAWS**

భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్యా అధినియం 2023 అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1వ తేది నుండి అమలులోకి రానున్నాయి. ఈ బిల్లులను గత ఏడాది శీతాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి , సమర్ధవంతమైన

న్యాయ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. కొత్త క్రిమినల్ చట్టాల ముఖ్య నిబంధనలలో భాగంగా  జరిగిన  సంఘటనలను ఆన్‌లైన్‌లో  నమోదు చేయడం ,  పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం  , బాధితులు ఎఫ్ఐఆర్ కాపీని ఉచితంగా పొందడం వంటివి ఉన్నాయి. ఇవే కాకుండా, అరెస్టు అయిన వ్యక్తి తన పరిస్థితి గురించి వివరించడానికి హక్కు ఉంటుంది. కొత్త చట్టాల్లో - మహిళలు, పిల్లలపై నేరాలకు సంబంధించిన పరిశోధనలకు కూడా ప్రాధాన్య మిచ్చారు.  కేసుకు సంబంధించిన  సమాచారాన్నంతా నమోదు చేసి , రెండు నెలల్లోగా పరిష్కరించాలని ఈ చట్టాలు పేర్కొంటున్నాయి.

NSD

KEJRIVAL ARREST:

మనీలాండరింగ్ కేసులో  ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్  కు ఢిల్లీ కోర్టు మూడు రోజుల సిబిఐ కస్టడీ విధించింది. అంతకుముందు రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్  ను హాజరుపరిచే ముందు సి.బి.ఐ అరవింద్ కే జ్రివాల్ ని అరెస్టు చేసింది . మనీలాండరింగ్ కేసులో విడుదలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర స్టే ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను కేజ్రీవాల్ ఉపసంహరించుకున్నారు.

NSD

**MORN.AMARNATH YATRA INSPECTION**

జమ్మూ కాశ్మీర్  లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నిన్న కాశ్మీర్ లోయలోని చందన్వారి బేస్ క్యాంపును సందర్శించి శ్రీ అమర్‌నాథ్ యాత్ర యాత్రికుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 29న పవిత్ర గుహాలయానికి యాత్ర ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అధికారులు, సర్వీస్ ప్రొవైడర్లతో  సమావేశం అయ్యారు. శిబిరాలు, నడక మార్గంలో ఆహారం, వసతి, ఆరోగ్య సంరక్షణ,  పారిశుధ్యం, విద్యుత్, నీటి సరఫరా, ఇతర సౌకర్యాలతో సహా భద్రతా ఏర్పాట్లు, సౌకర్యాలను ఆయన సమీక్షించారు.

NSD

## FUR. REV. L. K. ADVANI- HOSPITALISED

బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ గత రాత్రి ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరారు. వృద్ధాప్య సంబంధిత సమస్యల కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరారు. అద్వానీ ఆరోగ్యం నిలకడగా ఉందని, అద్వానీకి చికిత్స అందిస్తున్నట్లు ఎయిమ్స్ వర్గాలు తెలిపారు. 96 ఏళ్ల అద్వానీ ని ఎయిమ్స్ వృద్ధాప్య విభాగం వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు.

NSD

## MOR: T20 CRICKET WC- SEMI

ICC పురుషుల T20 ప్రపంచకప్ క్రికెట్‌లో భాగంగా ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా మధ్య మొదటి సెమీ-ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కడపటి వార్తలందే సమయానికి 9 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 45 పరుగులతో ఆడుతోంది. కాగా, గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలో ఈరోజు రాత్రి జరిగే రెండో సెమీఫైనల్ మ్యాచ్ లో గత విజేత ఇంగ్లండ్‌తో, భారత్ తలపడుతుంది. రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది. ఫైనల్ మ్యాచ్ శనివారం బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది.

NSD

## INDIAN HOCKEY TEAM - OLYMPICS

వచ్చే నెల 26 నుంచి ఆగస్టు 11 వరకు జరగనున్న పారిస్ 2024 ఒలింపిక్స్ కోసం 16 మంది సభ్యులతో కూడిన భారత పురుషుల హాకీ జట్టును హాకీ ఇండియా నిన్న ప్రకటించింది. ఐదుగురు ఒలింపిక్ కొత్త ఆటగాళ్లతో కూడిన జట్టుకు హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వం వహిస్తారు. మిడ్‌ఫీల్డర్ హార్దిక్ సింగ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. పారిస్ 2024 ఒలింపిక్స్ లో బెల్జియం, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, న్యూజిలాండ్, ఐర్లాండ్‌లతో పాటు భారతదేశం పూల్ B లో ఉంది. క్వార్టర్-ఫైనల్‌కు చేరుకోవడానికి , భారతజట్టు తమ పూల్‌లో ని మొదటి-

నాలుగు స్థానాలను తప్పనిసరిగా పొందాలి. వచ్చే నెల 27న న్యూజిలాండ్‌తో భారత్ తమ మొదటి మ్యాచ్ ను అడుతుంది. ఆ తర్వాత జూలై 29న అర్జెంటీనాతో, 30న ఐర్లాండ్‌తో, ఆగస్టు 1న బెల్జియంతో , ఆగస్టు 2న ఆస్ట్రేలియాతో మ్యాచ్ లు ఆడుతుంది. 8 స్వర్ణం , 1 రజతం , 3 కాంస్య పతకాలతో సహా 12 ఒలింపిక్ పతకాలను సాధించి న భారత్ గత వైభవాన్ని తీసుకురావడానికి హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని జట్టు ఉత్సుకతతో ఉంది.

NSD

**PKM:ANJALI MP-I 27.06.2024**
**MORN.PRESIDENT ADDRESS**

President Droupadi Murmu will address the joint sitting of Parliament today. Following the President's address, a motion of thanks will be moved in both Houses of Parliament which will be discussed by the members. The first session of the 18th Lok Sabha began last Monday and the Rajya Sabha session will begin today.

**<><>Suparna/0417 hrs**
**ANKIT EP-I 26-06-2024**

**AMIT SHAH DRUGS**

Home Minister Amit Shah today asserted that the government is firm in its commitment to make India a drug-free nation and is pacing towards achieving this goal with a whole-of-government approach. In a social media post, Mr Shah stated that government has adopted better coordination with 'bottom to top and top to bottom approach' in the fight against drugs. He said that government is determined to completely eradicate drug addiction under the policy of 'zero tolerance' against drugs. The Home Minister said that drugs are a challenge not only to the individual but also to the society and national security. He added that building a 'Drug Free India' is one of the major priorities of the government.

**<><>Suparna/1959 hrs**
**PKM:ANJALI MP-I 27.06.2024**
**MOR:CBI NEET**

A team of CBI yesterday reached Oasis School in Hazaribagh,

Jharkhand to investigate the NEET paper leak case. The CBI sleuths interrogated, the Principal of the school about various aspects related to paper leak. After interrogating CBI took the Principal with them for further questioning. The Principal was city coordinator of schools of Hazaribagh for NEET examination. The CBI team also quizzed officials of SBI Hazaribagh where question papers were stored. The Economic Offence Unit (EOU) of Bihar had earlier said that a partially burnt question paper seized from the Khemnichak play school in Patna, matched with the question paper received from the National Testing Agency (NTA), and the series of that question paper had been sent to the examination centre at the Oasis School in Kallu Chowk, Hazaribagh.

**K.K Lal/Jharkhand/0532 HRS**
**SUDHIR:SUSHMA NP-I 26.06.2024**
**MUMBAI -LANDSLIDE FREE (MUMBAI METRO)**

Maharashtra Chief Minister Eknath Shinde has said the work has started to build a 'landslide free Mumbai'. Speaking to reporters after inspecting the landslide-prone Asalpha village in Mumbai's Ghatkopar area, Mr. Shinde said a safety net is being installed on the hills, using Swiss technology and in a very modern and sophisticated way. He said that the net is being securely installed eight meters deep inside the rock to ensure that there is no landslide even during heavy monsoon. Hoping that this will prevent major accidents and loss of lives, Mr.Shinde said the civic body has identified 31 landslide prone areas where such nets are being installed on a war footing.

**<>JEEVAN BHAWASAR/NISHA RANEY/MUMBAI/MAIL/2320 HRS**

**27.06.2024 MOR: CBI COURT KEJRIWAL JAIL**

A Delhi court yesterday sent Chief Minister Arvind Kejriwal to three-day CBI custody, hours after he was arrested by the agency in connection with a money laundering case. Earlier, CBI, before producing Kejriwal in the Rouse Avenue Court, arrested him formally. In a related development, Mr Kejriwal withdrew his plea filed before the Supreme Court challenging the interim stay ordered by the Delhi High Court on his release on bail in the money laundering probe related to now-scrapped Delhi Excise Policy.

**SUDHIR NP-I 26-06-2024**

**FUR. REV. L. K. ADVANI- HOSPITALISED**

Veteran BJP leader Lal Krishna Advani has been hospitalised today at the All India Institute of Medical Sciences (AIIM) in Delhi. He was admitted tonight following some old age-related complications. AIIMS official said that Mr Advani is stable and under observation of doctors. The 96-year-old leader has been kept under the supervision of doctors of the geriatric department of AIIMS.

**VARIOUS SOURCES/0010 HRS**

**PKM:ANJALI MP-I 27.06.2024**

**MORN.AMARNATH YATRA INSPECTION**

In the Kashmir Valley, Lieutenant Governor Manoj Sinha yesterday visited Chandanwari Base camp and inspected the arrangements made for the pilgrims of Shri Amarnath Yatra. The Yatra to the holy cave shrine will begin on 29th of this month. He interacted with the officers and service providers and took a stock of the security arrangements and facilities including food and lodging, healthcare, connectivity, sanitation, power and water supply and other amenities at the camp and enroute. The Lt Governor is closely monitoring the Yatra arrangements and taking first-hand appraisal of the preparedness of the Administration, Shrine Board, Police and Security forces and various stakeholders ahead of the annual yatra of Shri Amarnath Ji.

**<><><>SUNIL KOUL/SRINAGAR/MAIL/0430HRS**

**PKM MP-II 27.06.2024**

**MOR: T20 CRICKET WC- SEMI**

In ICC Men's T20 World Cup Cricket, the first semi-final match between Afghanistan and South Africa is underway at the Brian Lara Stadium in Trinidad. Afghanistan opted to bat first after winning the toss. They were __________ for __________ in ___________ overs, a shortwhile ago.

South Africa have advanced to the semi-finals undefeated while, this is the maiden semi-final appearance for Afghanistan.

India will lock horns with the defending champions, England in the second semi-final this evening at the Providence Stadium in Guyana. India have remained unbeaten throughout this tournament. The match will start at 8 PM. The summit clash of the tournament will be played on Saturday, at Kensington Oval in Barbados. <><><>

**VISHNU/NET/0557 HRS**

**ANKIT EP-II 26/06/24**

**INDIAN HOCKEY TEAM - OLYMPICS (Details for website)**

Hockey India today announced the 16-member Indian men's hockey team for Paris 2024 Olympics, scheduled from 26th of next month to 11th August. The team, with five Olympic debutants, will be led by ace drag-flicker and defender Harmanpreet Singh. Powerful midfielder Hardik Singh will be the vice-captain.

The squad also features veteran goalkeeper PR Sreejesh. The defence line includes Harmanpreet Singh, Jarmanpreet Singh, Amit Rohidas, Sumit, and Sanjay, while the midfield will see the contributions of Raj Kumar Pal, Shamsher Singh, Manpreet Singh, Hardik Singh, and Vivek Sagar Prasad.

The forward line boasts formidable players such as Abhishek, Sukhjeet Singh, Lalit Kumar Upadhyay, Mandeep Singh, and Gurjant Singh.

Additionally, goalkeeper Krishan Bahadur Pathak, midfielder Nilakanta Sharma, and defender Jugraj Singh have been named as alternate athletes.

In Paris 2024 Olympics, India are placed in Pool B alongside defending Champions Belgium, Australia, Argentina, New Zealand, and Ireland. To advance to the Quarter-Finals, the team must secure a top-four finish in their pool.

Pool A comprises the Netherlands, Germany, Great Britain, Spain, South Africa, and host nation France, setting the stage for a highly competitive 12-team men's hockey tournament.

India will kick off their campaign on 27th of next month against New Zealand, followed by a match against Argentina on 29th July. They will then face Ireland on July 30 and and Belgium on 1st August, with their final group stage game against Australia on 2nd August.

It is worth mentioning that the Indian men's team has a rich Olympic history, having secured an impressive 12 Olympic medals, including 8 Gold, 1 Silver, and 3 Bronze medals, hence, the Harmanpreet-led team will be aiming to add another medal to the tally.

**<<<>>> SANJIO/IANS/1910 HRS**